వరి కోతలు వాయిదా వేసుకోవాలి

ప్రజాశక్తి-పిఠాపురం

తుపాను నేపథ్యంలో వరి కోతలను రైతులు వాయిదా వేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయకుమార్ సూచించారు. మంగళవారం మండలంలోని కోలంకలో ఆయన పర్యటించారు. తుపాను హెచ్చరికల నేపథ్యం కోతలు వాయిదా వేసుకోవాలన్నారు. పొలంలో మురుగు కాలువలు ఏర్పాటు చేసి నీటిని వెంటనే తీసివేయలని నీటిని తొలగించిన తర్వాత పొడ తెగులు సోకకుండా ఎకరానికి ప్రొపికోనాజోల్, లేదా హెక్సాకొనజోల్ పిచికారి చేయలన్నారు. ఫలితంగా గింజ రంగు మారకుండా తెగులు రాకుండా నివారించుకోవచ్చన్నారు. పంట పడిపోయిన చోట్ల నిలబెట్టి కట్టాలన్నారు. గింజ రంగు మారకుండా ఐదు శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలని సూచించారు.

అల్లకల్లోలం

మొంథా తుపాను ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాను అల్లకల్లోలం చేసింది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అంతర్వేదిపాలెం తీరాన్ని తాకినప్పటి నుంచి విధ్వంసాన్ని సృష్టిస్తూనే ఉంది. తుపాను ధాటికి భారీ వృక్షాలు సైతం నేలవాలాయి. వందలాది కొబ్బరి చెట్లు కూలిపోయాయి. విద్యుత్ స్తంభాలు, సెల్ టవర్లు విరిగి పడ్డాయి. ఈదురుగాలులు, భారీ వర్షానికి వేలాది ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. విద్యుత్ సరఫరాలేక గ్రామాలు అంధకారం చిక్కుకున్నాయి. రహదారులపై చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలడంతో రాకపోకలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ప్రజలు ప్రాణాలు గుప్పిట పట్టుకుని ఈ రోజు దాటితే చాలంటూ పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్నారు.

- మొంథా ప్రభావంతో విస్తారంగా వర్షాలు
- ఈదురుగాలులతో విరుచుకుపడ్డ తుపాను
- నేలవాలిన చెట్లు, విద్యుత్ స్తంభాలు, సెల్ టవర్లు
- పలు నివాస గృహాలకు నష్టం
- అంధకారంలో ప్రభావిత గ్రామాలు

ఉప్పాడలో మత్స్యకార గ్రామంపైకి ఎగసిపడుతున్న కడలి

ప్రజాశక్తి - కాకినాడ, రాజమండ్రి ప్రతినిధులు, అమలాపురం

బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాను తీవ్ర రూపంగా మారి తీరంపై విరుచుకుపడింది. దీని ప్రభావంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఉదయం నుంచి వర్షం పడుతూనే ఉంది. ఈదురు గాలులు వీచాయి. ఉప్పాడ, ఓడలరేవు, అంతర్వేదిలో సముద్రం ముందుకు చొచ్చుకొచ్చింది. ఉప్పాడలో అలల తాకిడికి పెద్దపెద్ద బండరాళ్లు సైతం ఎగిరిపడ్డాయి. కాకినాడ-ఉప్పాడ బీచ్ రోడ్డు పూర్తిగా శిథిలమైంది. అలల తాకిడికి యు.కొత్తపల్లి మండలంలో మత్స్యకార గ్రామాలు కోతకు గురయ్యాయి. కోనసీమ జిల్లాలో అన్ని మండలాల్లోనూ తుపాను ప్రభావం కనిపించింది. పలుచోట్ల వృక్షాలు, కొబ్బరి చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. దీంతో విద్యుత్ సరఫరాను అధికారులు ముందు జాగ్రత్త చర్యగా నిలిపేశారు. రాత్రి అంతా

అలల ఉధృతికి ధ్వంసమైన కాకినాడ- ఉప్పాడ బీచ్ రోడ్డు

చాలా గ్రామాలు అంధకారంలోనే ఉన్నాయి. తూర్పు గోదావరి జిల్లాలో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. విద్యుత్ స్తంభాలను విరిగిపడ్డాయి. సిబ్బంది వీటిని వెంటనే సరిచేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పలుచోట్ల ఇంకా పొలాలు ముంపులోనే ఉన్నాయి.

పునరావాస కేంద్రాల్లో అరకొరగానే సౌకర్యాలు

తుఫాను నేపథ్యంలో కోనసీమ జిల్లాలో 13వేల మందిని 271 పునరావాస కేంద్రాలకు తరలించారు. కొన్ని శిబిరాల్లో విద్యుత్ సౌకర్యం లేక నిర్వాసితులు ఇబ్బందులు పడ్డారు. రావులపాలెంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ముగ్గురు బాలింతలు కొవ్వుత్తుల వెలుతురులోనే ఉన్నారు. తాళ్లరేవు, పిఠాపురం, కాకినాడ రూరల్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో భోజనం మినహా మిగిలిన సౌకర్యాలు ఏవి సక్రమంగా లేవని బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పడుకునేందుకు ఎలాంటి సౌకర్యాలు లేవని తెలిపారు.

సురక్షిత ప్రాంతాలకు గర్భిణులు, బాలింతలు

కాకినాడ జిల్లాలో 95 మంది గర్భిణులను, 1,400 మంది బాలింతలను 52 ఆసుపత్రులకు, సురక్షిత ప్రాంతాలకు తరలించారు. హాస్టళ్లలో చదువుతున్న 14,499 మంది విద్యార్థులను సురక్షితంగా ఇంటికి పంపారు. 4,573 బోట్లు కొట్టుకుపోకుండా ఉప్పుటేరు, క్రీక్ లలో ఉంచుకోవాలని మత్స్యకారులకు సూచించారు.

ఏలేరుకు పోటెత్తుతున్న వరద

ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు ఏలేరుకు వరద నీరు పోటెత్తింది. ఏలేరు జలాశయం నుంచి దిగుప్రాంతాలకు 5 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం సామర్థ్యం 86.56 కాగా ప్రస్తుతం 85.38 అడుగులకు నీరు చేరింది. 21.72 టిఎంసిల నీరు నిల్వ ఉంది.21 టిఎంసిల కంటే అదనంగా వస్తున్న జాలాలను అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. తునిలో తాండవ నదికి వరద నీరు పోటెత్తింది.

తాడిచెట్టు కూలి మహిళ మృతి

ప్రజాశక్తి-మామిడికుదురు

మాకనపాలెంలో తాడిచెట్టు విరగిపడి గూడపల్లి వీరవేణి(56) అనే మహిళ మృతి చెందింది. ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నగరంలో తాడిచెట్టు కూలడంతో మందపాటి ప్రవీణ్(15) గాయపడ్డాడు. ప్రస్తుతం బాలుడు రాజోలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మొగలికుదురులో ప్రయాణిస్తున్న కారుపై కొబ్బరి చెట్టు పడింది. ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు.

పంటలకు తీవ్ర నష్టం

రామచంద్రపురంలో నేలకొరిగిన పంట

కోనసీమ జిల్లాలో 11,500 ఎకరాల్లో వరి పంట నీటి మునిగింది. మరో 432 ఎకరాల్లో పంట నేలవాలింది. తూర్పు గోదావరి జిల్లాలో 15,425 ఎకరాల్లో వరి పంట నేలకొరిగింది. మరో 600 ఎకరాల్లో ముంపునకు గురైంది. 1,997 ఎకరాల్లో మినప పంటకు నష్టం వాటిల్లింది. కాకినాడ జిల్లాలో 3,128 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. కోనసీమ జిల్లాలో కొబ్బరి చెట్లకు తీవ్ర నష్టం వాటిల్లింది. సుమారు 100కుపైగా కొబ్బరి చెట్లు కూలిపోయినట్టు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఉద్యాన పంటలైన అరటి, బొప్పాయి పంటలకూ నష్టం వాటిల్లింది. కూరగాయల పంటలు నీట మునిగాయి. నష్టాన్ని అంచనా వేయాల్సి ఉంది.

కూలిన ఇళ్లు, విద్యుత్ స్తంభాలు, సెల్‌టవర్లు

మామిడికుదురులో నేలకొరిగిన కొబ్బరి చెట్టు

తుపాను ప్రభావంతో వీచిన ఈదురు గాలులకు పలు ప్రాంతాల్లో ఇళ్లు కూలాయి. విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. కొన్ని చోట్ల సెల్‌టవర్లకూ నష్టం వాటిల్లింది. కాకినాడ జిల్లాలో 53 ఇళ్లకు నష్టం వాటిల్లింది. సుమారు 9.62 లక్షలకు నష్టం వాటిల్లింది. ఒక బోటు ధ్వంసం అయ్యింది. సుమారు రూ.20వేల నష్టం వాటిల్లింది. గొల్లప్రోలు, యు.కొత్తపల్లి, కిర్లంపూడిలో కాలువల గట్లకు, వంతెనలకు రూ.51.30 లక్షల మేర నష్టం వాటిల్లనట్టు అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. 33/11 కెవి ఫీడర్లు 52, 11 కెవి ఫీడర్లు 214, 33/11 కెవి సబ్‌స్టేషన్లు 38, మరో 181 విద్యుత్ స్తంభాలు, 11 కెవి కండక్టర్‌కు నష్టం వాటిల్లింది. తూర్పు గోదావరి జిల్లాలో 76 కచ్చా గృహాలు శిథిలమైనట్టు గుర్తించారు. వీటిలో ఏడు గృహాలకు నష్టం వాటిల్లింది. ఒక నివాస గృహం పూర్తిగా శిథిలమైంది. 13 విద్యుత్ స్తంభాలకు నష్టం వాటిల్లింది. వీటిని సిబ్బంది సరిచేశారు. 21 వృక్షాలు నేలకొరిగాయి.

తుపానుతో పలు రైళ్ల రద్దు

ప్రజాశక్తి - సామర్లకోట

తుపాను నేపథ్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు. విశాఖ-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్, విశాఖ- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్, విశాఖ- ఎన్ఇడి ఎక్స్‌ప్రెస్, విశాఖ-సికింద్రాబాద్, విశాఖ-న్యూఢిల్లీ, విశాఖ - మచిలీపట్నం, విశాఖ -ఎల్టిటి, రాయగడ-గుంటూరు, బిబిఎస్ఎన్- శివాజీ, లింగంపల్లి-కాకినాడ ఎక్స్‌ప్రెస్‌లు రద్దయినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు.



ధ్వంసమైన బీచ్ రోడ్డు

బీచ్ రోడ్డు ధ్వంసం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

తుపాను బలపడడంతో ఉప్పాడ సముద్రం పది మీటర్ల మీద పొంగి అలలు విరుచుకు పడుతున్నాయి. రాకాసి అలలకు సూరాడపేట, మాయాపట్నం తదితర తీర ప్రాంత మత్స్యకార గృహాలు సముద్రపు అలలకు నేలమట్టం అవుతున్నాయి మరోపక్క పల్లిపేట, రంగంపేట వద్ద ఉన్న బీచ్ రోడ్డు రక్షణ రాళ్ళ తెగడంతో కోతకు గురవుతూ సముద్రపు అలలు మరోపక్క భారీ వర్షానికి నీరు గ్రామంలోకి చొచ్చుకు వస్తున్నాయి. భారీగా వీస్తున్న ఈదురు గాలులతో కొత్తపల్లి, రమణక్కపేట, నాగులపల్లి ప్రాథమిక పాఠశాల 2 మూలపేటలో విద్యుత్ స్తంభాలు, భారీ వక్షాలు నేలకూలాయి. డిఐజి అశోక్ కుమార్, ఆర్‌డిఒ మల్లిబాబు పరిశీలించారు.

పునరావాస కేంద్రాల్లో సిపిఎం పరిశీలన

ప్రజాశక్తి- కాకినాడ రూరల్, కాకినాడ, పెద్దాపురం

కాకినాడ రూరల్ సముద్ర తీర ప్రాంతం వాకలపూడి, సూర్యారావుపేటలో తుపాను పునరావాస కేంద్రాలను సిపిఎం బృందం మంగళవారం పరిశీలించింది. పార్టీ జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు మాట్లాడుతూ సూర్యారావుపేట కాకినాడ సముద్ర తీరానికి అతి దగ్గరగా ఉన్న ప్రాంతం అని, ప్రతి చిన్న తుపానూ ప్రభావం ఈ గ్రామంపై పడుతుందన్నారు. సూర్యారావుపేటలో నిర్మించిన తుపాను షెల్టర్ బిల్డింగ్ అందుబాటులో లేకపోవడంతో హైస్కూల్లో చిన్న చిన్న గదుల్లో పునరావాసం ఏర్పాటు చేశారన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అధికారులు, ప్రజాప్రతినిధులు నామమాత్రపు సేవలందించి తర్వాత ఈ గ్రామాలను పట్టించుకోవడం లేదన్నారు విమర్శించారు. రూ.కోట్లతో నిర్మించిన సూర్యారావుపేట తుపాను షెల్టర్ బిల్డింగ్‌కు మరమ్మతులు చేయకపోవడం వల్ల మత్స్యకారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. రూరల్ ఎంఎల్ఎ, జిల్లా అధికారులు వెంటనే స్పందించి తుపాను షెల్టర్ బిల్డింగుకు మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తొట్టిపూడి రాజా, ఎవి.కృష్ణాజి, నూకరాజు, సురేష్, రామకృష్ణ, ప్రసన్న, ప్రసాద్, రాజు, కిషోర్, రమేష్, అప్పాజీ, కాశిబాబు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ నగరంలో డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని సిపిఎం బృందం పరిశీలించింది. పార్టీ నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ సంజయ్ నగర్ డంపింగ్ యార్డ్‌కు ఒకే మార్గం ఉండడంవల్ల, చెత్త పేరుకుపోయి వాహనాల రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా ఉన్నాయని తెలిపారు. వాహనాల నుండి చెత్తని డంపు చేసే సమయంలో డ్రైవర్లు, వర్కర్లు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు కె.సత్తిరాజు, మలక వెంకటరమణ లతో పాటు మేడిశెట్టి వెంకటరమణ, టి.రాణి తదితరులు ఈ పర్యటనలో ఉన్నారు. కాకినాడ ఎఎంజి స్కూల్లో పునరావాస కేంద్రాన్ని సిపిఎం బృందం పరిశీలించింది. పునరావాస కేంద్రంలో ఉన్న వారి కంటే ఇతరులే ముందుగా వచ్చి భోజనం చేయడం తమ పిల్లలు భోజనం కోసం ఎదురుచూడాల్సి వచ్చిందని వారు వాపోయారు. పునరావాస కేంద్రంలో పెద్దలు, పిల్లల జాబితా నిర్వహించాలని, ఆ జాబితా ప్రకారం ఉదయం, మధ్యాహ్నం, రాత్రి ఆహార ఏర్పాట్లు, మంచినీళ్లు, పిల్లలకు పాలు ఇతర సౌకర్యాలు అందే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు.

పెద్దాపురం పట్టణంలో చెట్లు, విద్యుత్ స్తంభం

కాకినాడ రూరల్‌లో పర్యటిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ప్రసాదరావు

పడిపోయిన గౌరీ కోనేరు ప్రాంతాన్ని సిపిఎం బృందం పరిశీలించింది. ఆ ప్రాంతాన్ని పరిశీలించడానికి వచ్చిన కమిషనర్, తహశీల్దార్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో విద్యుత్ లేని కారణంగా మంచినీటి సమస్య పరిష్కారానికి తక్షణం జనరేటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నీలపాల సూరిబాబు, మండల కార్యదర్శి డిజక్రాంతి కుమార్, సిరపసిరపరపు శ్రీనివాస్ ఉన్నారు.

దెబ్బతిన్న 181 విద్యుత్ స్తంభాలు

యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

తుపాను నేపథ్యంలో పలు చోట్ల భారీ వర్షాలతో పాటు పెద్ద ఎత్తున ఈదురు గాలులు వీస్తున్నాయి. దీంతో పలుచోట్ల భారీ వక్షాలు, చెట్లు నేలకొరుగుతున్నాయి. దీంతో విద్యుత్తు స్తంభాలు సైతం కూలుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు పునరుద్ధరణ పనులను వేగవంతంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం రాత్రి 7 గంటల వరకూ జిల్లాలో అన్ని ప్రాంతాల్లో 3 లక్షల 22 వేల 742 విద్యుత్ స్తంభాలు ఉండగా పలు చోట్ల 181 స్తంభాలు దెబ్బతిన్నాయి. ఇప్పటి వరకూ 94 స్తంభాలను పునరుద్ధరించారు. 33/11 కెవి 99 సబ్ స్టేషన్లు ఉండగా 38 ప్రభావితం కాగా వీటిల్లో 31 సబ్ స్టేషన్లను సరి చేశారు. 33 కెవి ఫీడర్లు 70 ఉండగా అందులో 52 తుపానుకు ప్రభావితం కాగా 40 ఫీడర్లను సరిచేశారు. 11 కెవి ఫీడర్లు 443 ఉండగా 214 ప్రభావితం అవ్వగా 153 ఫీడర్లను పునరుద్ధరించారు.1159 మంది సిబ్బంది 101 బ్యాచులుగా ఈ పునరుద్ధరణ పనులను చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

తీరప్రాంతాల్లో డిఐజిల పర్యటన

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

తుపాను నేపథ్యంలో అధికారులు ఏలూరు రేంజ్ డిఐజి జివిజి.అశోక్ కుమార్, గ్రేహౌండ్స్ డిఐజి అట్టాడ బాపూజీ మంగళవారం సముద్రతీర ప్రాంతాలను సందర్శించారు. తుపాను ప్రభావం ఎక్కువగా ఉండే ఉప్పాడ, వాకలపూడి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఎస్‌డిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉన్నాయన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లు, రెవెన్యూ, గ్రామ సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసి అత్యవసర సేవలు అందించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 24 గంటలూ కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. విద్యుత్ తీగలు తెగిపోవడం, చెట్లు కూలిపోవడం వంటి ప్రమాదాలను గమనించిన వెంటనే 100 లేదా 112 నంబర్‌కు సమాచారమివ్వాలన్నారు.

నేలకొరిగిన భారీ వృక్షాలు

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండల వ్యాప్తంగా భారీ వృక్షాలు నేలకొరిగాయి. కొన్నిచోట్ల విద్యుత్ తీగలపై విరిగిపడ్డాయి. దీంతో అధికారులు తొలగించే పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. పట్టణంలో ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద ఉన్న మధు గ్యారేజ్ వద్ద ఒక భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో అక్కడ ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు మోటార్ వెహికల్స్ విద్యుత్ తీగలపై కొంతమేరకు నష్టం వాటిల్లింది. కొన్ని ప్రాంతాల్లో చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడ్డాయి. ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. తొలగించే పనులను విద్యుత్ శాఖ ఫైర్ డిపార్ట్మెంట్ క్రేన్ల సాయంతో తొలగించే పనులను అధికారులు చేపట్టారు.

నేలకొరిగిన భారీ వృక్షం

తొండంగిలో పర్యటిస్తున్న ఎంపీ, ఎంఎల్ఎ

కార్టూ'నిజం'



నేలకొరిగిన పంట పొలాలు

తుపాను ప్రభావంతో మంగళవారం ఉదయం నుంచి వీచిన భారీ గాలులకు పలుచోట్ల పంట పొలాలు నేలకొరిగాయి.

ప్రజాశక్తి- యంత్రాంగం

తాళ్లరేవు పి.మల్లవరం, జార్జిపేట, లచ్చిపాలెం పంచాయతీల పరిధిలో పంట పొలాలు నేలకొరిగాయి. పూర్తిగా గింజ తోడుకొనని దశలో ఉన్న పంటలకు నష్టం వాటిల్లింది. దీంతో కౌలు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని కోరుతున్నారు. పోలేకుర్రులో రెండు చోట్ల చెట్లు రోడ్డుకు అడ్డంగా పడిపోయాయి. జి.వేమరంలో ఒక చెట్టు విద్యుత్ స్తంభంపై పడిపోవడంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. కేశవస్వామి బైపాస్ కాలనీలో పిప్పర సూర్యనారాయణ నాగమణి పూరిగుడిసె గాలుల ధాటికి నేలకొరిగింది. అందులో చిక్కుకున్న దంపతులను స్థానికులు రక్షించి బయటకు తీసుకొచ్చారు.

పిఠాపురంలో నేలకొరిగిన వరి పంట

పిఠాపురం వర్షానికి తోడు గాలులు తోడవడంతో పిఠాపురం పట్టణం, మండలంలో పలుచోట్ల వృక్షాలు నేలకూలాయి. జగపతిరాజపురంలో పంట పొలంలో చెట్లు నెలకూలడంతో వరి పనలు ఒరిగాయి. జమునపల్లి, గోకివాడ గ్రామాల్లో పంట పొలాలు పాక్షికంగా నీట మునిగాయి. పి.తిమ్మాపురం, రాయవరంలో భారీ గాలులకు వరి పనలు నేలకొరిగాయి. ఇప్పటికే ఎకరాకు రూ.25 వేల చొప్పున పెట్టుబడి పెట్టానని, తుపాను నేపథ్యంలో గాలులకు ఎకరం పొలంలో పనలు నెలకు ఒరిగాయని తెలిపారు. 5 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నామని, ఇదేవిధంగా గాలులు రెండు రోజులు వీస్తే మిగిలిన పంట అంతా చేజారిపోతుందని, పెట్టుబడి అంతా వథా అవుతుందని గ్రామానికి చెందిన రైతు మాదేపల్లి శ్రీను ఆవేదన వ్యక్తం చేశాడు.

గండేపల్లి తుపాను కారణంగా పడిపోయి మినప చేలను గుర్తించి, రైతులకు తగిన న్యాయం చేసేందుకు

తాళ్లరేవులో నేలకొరిగిన వరి పంట

చర్యలు తీసుకుంటున్నట్టు ఎఒ లక్ష్మి తెలిపారు. మండలంలోని తాళ్లూరు, యల్లమెల్లి గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న మినప చేలను ఆమె పరిశీలించారు. మండలంలో 1037 ఎకరాల్లో మినుము సాగు చేశారుని, 800 ఎకరాల్లో పంట వర్షం ప్రభావానికి గురైనట్టు తెలిపాపరు. యల్లమిల్లి, తాళ్లూరులో అక్కడక్కడా మినుము మొక్కలు గింజల రావడం గమనించామన్నారు.

సామర్లకోట నష్టం వాటిల్లిన పొలాలను మంగళవారం వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దుర్గాలక్ష్మి, వ్యవసాయ అధికారి వంగపండు మురళీధర్, ఎఇఒలు కమలాశాంతి, రూపా, విఎఎ శిరీష, షానవాజ్‌ల బృందం అచ్చంపేట, భీమవరం, సామర్లకోట, పవర గ్రామాల్లో పర్యటించి పరిశీలించారు. పర్యటన సందర్భంగా రైతులకు తుఫాన్ ప్రభావం వల్ల నష్టపోయిన వరి పంటల పునరుద్ధరణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు అందజేశారు. మండల పరిధిలో ఇప్పటి వరకూ 1917 ఎకరాల్లో మండల పరిధిలో 17 గ్రామాల్లో వరి పంట నష్ట పోయిందని ఎఒ మురళీధర్ తెలిపారు.

పలు గ్రామాల్లో ఎంపీ, ఎంఎల్ఎ పర్యటన

ప్రజాశక్తి- శంఖవరం, కోటనందూరు

ప్రభుత్వ విప్, తుని ఎంఎల్ఎ యనమల దివ్య మండలంలోని తుపాను ప్రభావిత గ్రామాలను మంగళవారం సంద ర్శించారు. ముస లయ్యపేట, పెరుమాళ్ల పురం, గ్రామాల్లో పర్యటించి బాధితులతో మాట్లాడారు. చోడిపిల్లిపేటను సందర్శించి మత్స్యకార కుటుంబాలను పరామర్శించారు. పునరావాసం, సహాయక కార్యక్రమాలపై బాధితులను అడిగి తెలుసుకున్నారు. సముద్ర తీరం వద్ద నిలిచిపోయిన 300 బోట్లను పరిశీలించారు. అనంతరం పునరావాస కేంద్రాల వద్ద బాధితులకు భోజనాలు వితరణ చేశారు. తొండంగి మండలం గడ్డిపేట, బుచ్చియ్యపేటలో పునరావాస కేంద్రాలను ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌తో కలిసి ప్రభుత్వ విప్ యనమల దివ్య సందర్శించారు. వరద బాధితులను పరామర్శించారు. కూటమి నాయకులు చింతమనీడి అబ్బాయి, యనమల రాజేష్, యనమల లక్ష్మణరావు పాల్గొన్నారు.

ప్రమాదకర హోర్డింగ్‌ల తొలగింపు

ప్రజాశక్తి - సామర్లకోట

తుపాను ప్రభావంతో వీస్తున్న ఈదురు గాలుల నేపథ్యంలో ప్రజలకు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టారు. సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలోని హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, నేమ్ బోర్డులు తొలగించే పనులను మంగళవారం మున్సిపల్ అధికారులు ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో బడుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొని పర్యవేక్షించారు. పట్టణంలోని రాజీవ్ గహకల్ప కాలనీ వద్ద అప్పట్లో ఏర్పాటు చేసిన కాలనీ భారీ ఐరన్ హోల్డింగ్ ప్రమాదకరంగా ఉండడంతో పొక్లెయిన్‌తో తొలగించారు. స్థానిక రైల్వే స్టేషన్ సెంటర్ ప్రాంతాల్లో ప్రమాదకరంగా ఉన్న భారీ ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు తొలగించారు.

రోడ్డు ప్రమాదంలో వలస కూలీ మృతి

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల కొండాలమ్మ గుడి సమీపంలో 216 ఎ జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో వలస కూలీ మతి చెందింది. ఈ ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ జి.నరేష్ తెలిపిన వివరాలు ప్రకారం..ఒడిశా రాష్ట్రం కోరపుట్టు జిల్లాలో అంపబలిలోని దొండగూడకు చెందిన వలస కూలి కె.రమ(40) మండలంలోని చొప్పెల్ల ఇటుక బట్టీలలో తన భర్త సుధ తో కలిసి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి జాతీయ రహదారి పైకి బహిర్భూమికి వెళ్లేందుకు వచ్చిందన్నారు. ఇంతలో గుర్తు తెలియని వాహనం రమను ఢీకొట్టి వెళ్లిపోయింది. దీంతో తీవ్ర గాయాలతో రమ అక్కడికక్కడే మతి చెందింది. ఈ మేరకు భర్త ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. అలాగే మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి అనంతరం బంధువులకు అప్పగించారు.

పలు గ్రామాల్లో తెగిన విద్యుత్ వైర్లు

ప్రజాశక్తి-రౌతులపూడి

బలంగా విస్తున్న గాలులతో విద్యుత్ వైర్లు తెగిపోవడంతో మండలంలోని ఎ.మల్లవరం, బలరామపురం, పారుపాక గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలకు అవస్థలు తప్ప లేదు. తుపాను ప్రభావంతో చేతికి వచ్చిన పంట నష్టపోతున్నామని పత్తి రైతులు దిగులు చెందుతున్నారు. మండలవ్యాప్తంగా 700 ఎకరాలలో పత్తి పంట పండిస్తున్నారని, ప్రభుత్వం నష్టపరిహారం మంజూరు చేసి తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

పునరావాస కేంద్రానికి రెండు వందల మంది

ప్రజాశక్తి -కరప

మండలం ఉప్పలంకలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి 200 మందిని తరలించినట్టు తహశీల్దారు టి.దుర్గాప్రసాద్ తెలిపారు. ఆహారం, తాగునీరు, వైద్య సేవలు, ఇతర అవసరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎస్ఐ టి.సునీత రోడ్లపై పడిన చెట్లను ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా తొలగించారని తెలిపారు. డిటి భద్రరావు, ఆర్ఐ పవన్, పంచాయతీ కార్యదర్శి దుర్గ భవాని, పాల్గొన్నారు.

పెరిగిన ఏలేరు వరద ఉధృతి

ప్రజాశక్తి - జగ్గంపేట, కిర్లంపూడి

ఏలేరు రిజర్వాయర్ నుంచి 5 వేల క్యూసెక్కుల నీటిని కిందికి విడుదల చేయడంతో కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో ఏలేరు పరీవాహక గ్రామాల్లో ముంపు వాటిల్లే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గతేడాది ఇదే తరహాలో జగ్గంపేట మండలం ఇర్రిపాక వద్ద ఏలేరు కాలువ గట్లు తెగాయి. దీంతో గట్టును ఇసుక బస్తాలతో పటిష్ట పరుస్తున్నారు. మంగళవారం రెవిన్యూ అధికారులు, పోలీసులు, టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆ పనులను పర్యవేక్షించారు. మండలంలో ఎక్కడైనా ముంపు ప్రభావం ఉంటే వాటిని ఎదుర్కొనే విధంగా అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏలేరు పరీవాహక గ్రామాల వెంబడి పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

పంటల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గంపేట

ఏలేరు కాలువ ద్వారా ముందుగా సాగు చేసిన వరి పంటలను మంగళవారం వ్యవసాయ అధికారులు పరిశీలించారు. మండలంలోని రామవరం, కాట్రావులపల్లి, జగ్గంపేట గ్రామాల్లో కోతకు వచ్చే వరి పొలాలను పరిశీలించినట్లు మండల వ్యవసాయాధికారి నరసింహం తెలిపారు. పంటలు అన్ని బాగానే ఉన్నాయని ఎటువంటి నష్టం వాటిల్లేదని చెప్పారు. ఆయన వెంట వ్యవసాయ సహాయకులు రాకేష్ ఉన్నారు.

అవినీతి రహిత సమాజానికి కృషి

ప్రజాశక్తి-గండేపల్లి

అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూరంపాలెం పవర్ గ్రిడ్ డిజిఎం పవన్ కుమార్ అన్నారు. మంగళవారం సూరంపాలెం పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో అవినీతి అవగాహన వారోత్సవాల ప్రారంభోత్సవం మొదలయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు-2025లో భాగంగా ఉద్యోగులు, కళాశాల, హైస్కూల్ విద్యార్థులకు 'విజిలెన్స్: మనందరి సంయుక్త బాధ్యత' అనే అంశంపై వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామస్తులకు అవగాహనా సదస్సులు నిర్వహించి జాగృతం చేస్తున్నామని తెలిపారు.

క్యాంటీన్‌లో అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక పాత పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం నిర్వహించిన డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేశారు. తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ కాంటీన్‌లో పేదలకు ఆహారం వడ్డించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కురుమళ్ల నాగేశ్వరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

దళిత కాలనీలో నిర్మిస్తున్న రోడ్డు

సొంత నిధులతో రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-గండేపల్లి

యల్లమిల్లి దళిత కాలనీలో తుపాను కారణంగా కాలనీలో రోడ్డు అస్తవ్యస్తంగా తయారై డ్రైనేజీల్లో మురుగునీరు నిల్వ ఉండిపోయింది. టిడిపి నాయకుడు సుంకవిల్లి సత్యనారాయణ తన సొంత నిధులతో మంగళవారం రోడ్డు వేయించి డ్రైనేజీలు శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ స్ఫూర్తితో గ్రామంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ గణపతి, చీకట్ల నాగరాజు పాల్గొన్నారు.

యానాం వార్తలు

చెట్టును తొలగిస్తున్న అధికారులు

ప్రమాదకర చెట్ల తొలగింపు

ప్రజాశక్తి - యానాం

మొంథా తుఫాన్ ప్రభావంతో వీస్తున్న ఈదురు గాలుల నేపథ్యంలో ప్రజలకు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టారు. నియోజకవర్గ పరిధిలో ప్రమాదకరంగా ఉన్న చెట్లను జెసిబిల సహాయంతో మున్సిపల్ సిబ్బంది మంగళవారం ఉదయం నుంచి తొలగింపు చర్యలు చేపట్టారు. మొంథా తుఫాన్ దుసుకొస్తున్న నేపథ్యంలో భారీ ఈదురు గాలులకు యానాంలో పలు భారీ వక్షాలు నేలకొరిగాయి. ఎన్‌డిఆర్ అఫ్ బృందం, అగ్నిమాపక, విద్యుత్, మున్సిపాలిటీ తదితర శాఖల అధికారులు ఎప్పటికప్పుడు యుద్ధ ప్రాతిపదికన వాటిని తొలగిస్తున్నారు. స్థానిక అతిథి గృహం వద్ద భారీ మామిడి చెట్టు నేలకొరిగింది. త్యాగరాయ వీధిలో పాత కోర్టు వద్ద కొండమల్లి చెట్టు, భీమ్ నగర్‌లో భారీ మామడి చెట్టు, కనకాల పేటలో కొబ్బరి చెట్టు కరెంటు తీగలపై పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన వాటిని తొలగించి విద్యుత్ సరఫరా ఇచ్చేందుకు ప్రయత్నాలు చేపట్టారు. మంగళవారం ఉదయం నుంచి విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

నావలను భద్రపరుస్తున్న మత్స్యకారులు

యానాం గౌతమి గోదావరి నదిలో అలలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో మత్స్యకారులు తమ నావలను ఒడ్డుకు చేర్చుకుని భద్రపరుస్తున్నారు. అదేవిధంగా బీచ్‌కి పర్యాటకులకు రాకుండా పోలీసులు గస్తీకాసారు.

తీర ప్రాంతంలో పర్యటిస్తున్న ఎంఎల్‌ఎ అశోక్

తీర ప్రాంతాల్లో అధికారుల పర్యటన

ప్రజాశక్తి - యానాం

మొంథా తుఫాన్ దూసుకొస్తున్న నేపథ్యంలో గోదావరి నది తీర ప్రాంతాలైన సావిత్రి నగర్, గిరియంపేట, దరియాలతిప్ప, ఫరంపేట అగ్రహారం తదితర ప్రాంతాల్లో ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, ఆర్ఎఒ అంకిత్‌కుమార్ సుడిగాలి పర్యటనలు చేశారు. ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆర్ఎఒ అంకిత్‌కుమార్‌తో కలిసి పునరావస కేంద్రాలను పరిశీలించారు. అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆర్ఎఒను కోరారు. తుపానును ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు ఎంఎల్‌ఎ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్ఎఒ అంకిత్‌కుమార్ మాట్లాడుతూ అత్యవసర పనుల కోసం జెసిబిలు, చెట్లను నరికేందుకు యంత్రాలను సిద్ధం చేసినట్టు తెలిపారు. ఆరోగ్య కేంద్రాలు, జిప్మర్ ఆసుపత్రి, డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. 16 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా ప్రమాదాల్లో ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు. లిక్కర్ షాపులు, ఇతర దుకాణాలు మంగళవారం మధ్యాహ్నం నుంచి మూసివేశారు. మల్లాడి కృష్ణారావు పలు గ్రామాల్లో పర్యటించి ఎప్పటికప్పుడు తుపాను తీవ్రతను ఎప్పటికప్పుడు పుదుచ్చేరి సిఎం రంగస్వామికి ఫోన్లో వివరించారు.

అంధకారంలో యానాం

ప్రజాశక్తి - యానాం

మొంథా తుపాను ప్రభావంతో భారీ వృక్షాలు, చెట్లు కరెంటు తీగలపై పడి వైర్లు తెగిపోవడంతో అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఈ సందర్భంగా యానాం ప్రాంతమంతా అంధకారంలో ఉంది. మంగళవారం ఉదయం నుంచి కరెంటు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. చీకట్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి స్థానిక ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మంగళవారం రాత్రి పలు గ్రామాల్లో పర్యటించి కొవ్వొత్తులు పంపిణీ చేశారు.

పావనమూర్తి మరణం తీరని లోటు

ప్రజాశక్తి -తాళ్లరేవు

తొలితరం అంబేద్కరీయుడు అంబేద్కర్ మిషన్ వ్యవస్థాపకులు, బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఎపి శాఖ తొలి అధ్యక్షుడు చింతకాయల పావన మూర్తి మరణం తీరని లోటని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి యడ్ల కుటుంబరావు అన్నారు. యానాం పట్టణానికి చెందిన పావనమూర్తి ఉద్యోగ రీత్యా విశాఖపట్టణంలో స్థిరపడడంతో పాటు విశాఖ కేంద్రంగా ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు, బౌద్ధ సమావేశాలు, చైతన్య కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రఘాడ సంతాపం తెలిపారు.

బహిరంగ వేలం వాయిదా

ప్రజాశక్తి-పెద్దాపురం

స్థానిక మరిడమ్మ అమ్మవారికి యాత్రికులు సమర్పించే మేకలు, కోళ్లు తీసుకునేందుకు 5 నెలల కాల పరిమితి హక్కుకు సంబంధించి ఆలయం వద్ద మంగళవారం నిర్వహించిన బహిరంగ వేలం పాటకు ఎవరూ హాజరు కాకపోవటంతో వేలం వాయిదా వేసినట్టు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి ఈ వేలం పాట ఎప్పుడు నిర్వహించేదీ తర్వాత తెలియజేస్తామన్నారు.

పునరావాస కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రూరల్ మండలంలో పునరావాస కేంద్రాలను ఎంఎల్‌ఎ పంతం నానాజీ, ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్ పరిశీలించారు. బాధితుల వద్ద భోజనం చేసి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పునరావాస కేంద్రాలకు తరలిరావడానికి చాలామంది ఇబ్బంది పడుతున్నారని, వారికి అన్ని సౌకర్యాలూ కల్పిస్తామని తెలిపారు.

ఏలేరు రిజర్వాయర్‌కు భారీగా వరద నీరు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

తుపాను ప్రభావంతో ఏజెన్సీ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు రిజర్వాయర్‌లోకి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతోంది. రిజర్వాయర్‌లోకి మంగళవారం మధ్యాహ్నం వరకు సరాసరి 2000 క్యూసెక్కులు వరద నీరు వచ్చి చేరింది. భారీ వర్షాలతో రిజర్వాయర్‌లోకి వరద నీరు పెరిగి 6500 క్యూసెక్కుల వరకు వచ్చి చేరుతోంది. ఈ నేపథ్యంలో అధికారులు దిగుప్రాంతాలకు 5000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ సామర్థ్యం 86.56 మీటర్లు కాగా రిజర్వాయర్లో ప్రస్తుతం 85.39 మీటర్లకు చేరుకుంది. దిగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండడంతో రిజర్వాయర్ నుంచి నీటి విడుదల వల్ల జగ్గంపేట, కిర్లంపూడి, పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాల్లో పల్లపు ప్రాంతాలు, పంట పొలాలకు వరద ముంపు పొంచి ఉంది. ఆ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

ప్రజాశక్తి- తాళ్లరేవు

తుపాను విపత్కర పరిస్థితుల్లో ప్రజలందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, ముమ్మిడివరం ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. మండలంలోని పునరావాస కేంద్రాలను సందర్శించి ప్రజలతో మాట్లాడారు. కోరంగి పంచాయితీ హోప్ ఐలాండ్‌కు చెందిన ప్రజలు కాకినాడ డ్రైవర్స్ కాలనీలో ఉన్న పునరావాస కేంద్రాన్ని వీరు సందర్శించారు. కేంద్రంలో విద్యుత్ సౌకర్యం, సరైన ఇతర సదుపాయాలు లేకపోవడంతో ఎంపీ హరీష్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి వెంటనే సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. తుపాను వల్ల వలలు, బోట్లకు నష్టం జరిగితే ప్రభుత్వం ఆ నష్ట పరిహారం చెల్లిస్తుందన్నారు. అనంతరం మండలంలోని పటవల, చొల్లంగి పునరావస కేంద్రాలను వీరు సందర్శించారు. గాడిమొగ పునరావాస కేంద్రంలో అత్యధికంగా ప్రజలు ఆశ్రయం పొందడం వల్ల తగిన ఏర్పాట్లు చేసినట్లు ప్రత్యేక అధికారి కెవి.సూర్యనారాయణ తెలిపారు. ధూళిపూడి వెంకటరమణ, టేకుమూడి లక్ష్మణరావు, కట్ట త్రిమూర్తులు, వాడ్రేవు వీరబాబు, పొన్నమండ రామలక్ష్మి, ముత్యాల జయలక్ష్మి, మందాల గంగ సూర్యనారాయణ, ఉంగరాల వెంకటేశ్వరరావు, అత్తిలి బాబూరావు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రంలో మాట్లాడుతున్న ఎంపీ హరీష్, ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు

ఏలేరు కాలువ గట్టు పటిష్టతకు చర్యలు

ప్రజాశక్తి-సామర్లకోట

ఏలేశ్వరం వద్ద ఏలేరు ప్రాజెక్టు నుంచి అంతకంతకూ నీటిని కిందకి విడుదల చేయడంతో ఏలేరు కాలువలో సామర్లకోట వద్ద పొంగి ప్రవహిస్తోంది. సామర్లకోట కాలువ ద్వారా వికె.రాయపురం మీదుగా కాకినాడ సముద్రంలో ఏలేరు జలాలు కలుస్తాయి. ఈ నేపథ్యంలో సామర్లకోట మండలం వికె.రాయపురం వద్ద బలహీనంగా ఏలేరు కాలువ గట్టు సుమారు 5500 ఇసుక బస్తాలతో పటిష్టంగా చేసే చర్యలు సోమవారం రాత్రి నుండి చేపట్టారు. ఇప్పటివరకు సుమారు 3000 ఇసుక బస్తాలతో పని చేపట్టగా మిగతా పని కొనసాగుతోంది. ఈ పనులను సామర్లకోట డిప్యూటీ తహశీల్దార్లు యడ్ల శ్రీనివాస్, కె.పద్మజ పర్యవేక్షిస్తున్నారు. గత ఏడాది తున్ను ఈ గట్టు బలహీనంగాగా తాత్కాలికంగా ఇసుక బస్తాలు వేసి రక్షణ చర్యలు చేపట్టారు. ఈ గట్టుకు గండి పడితే మండలంలోని వికె.రాయపురం, బోయినపూడి గ్రామాలు ముంపునకు గురి కావడంతో పాటు వందలాది ఎకరాల్లో పంట నష్టపోయే ప్రమాదం ఉంది. పనులను ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్, టిడిపి యువ నాయకుడు నిమ్మకాయల రంగనాగ్ తదితరులు పరిశీలించి పర్యవేక్షించారు.

కాల్వ గట్టును పటిష్టం చేస్తున్న అధికారులు, సిబ్బంది

ఏలేరు కాల్వను పరిశీలించిన ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-పెద్దాపురం

కాండ్రకోటలోని ఏలేరు కాలువ పరీవాహక ప్రాంతాన్ని ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప మంగళవారం పరిశీలించారు. గ్రామంలోని ఏలేరు దబ్బ కాలువలో నీటి ఉధృతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కె.వెంకటలక్ష్మి, ఎస్ఐ వి.మౌనిక, ఎలిశెట్టి నాని, కొత్తెం వెంకట శ్రీనివాసరావు, మొయిళ్ల కృష్ణమూర్తి, టిడిపి నాయకులు, రైతులు, విఆర్‌ఒలు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎద్దాపురం మండల పరిధిలోని వడ్లమూరు-జీ రాగం పేట ఏలేరు వంతెన వద్ద ఏలేరు నీటి ఉధతిని మంగళవారం వ్యవసాయ అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ఏలేరు నీటి ఉధతిని పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కే సంజయ్ కుమార్ రైతులకు. ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జలదాని సుబ్రహ్మణ్యం, నీటి సంఘం అధ్యక్షులు దేవళ్ల వరప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

ఏలేరు కాలువను పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ

యాత్రికులు మెచ్చేలా పరిశుభ్రత

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానానికి వచ్చే యాత్రికులు మెచ్చుకునేలా పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని దేవస్థానం ఇఒ వి.సుబ్బారావు ఆదేశించారు. మంగళవారం కొండపైన కమాండ్ కంట్రోల్ రూమ్‌లో శానిటేషన్ విభాగంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇఒ మాట్లాడుతూ శానిటేషన్ పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అందుకు అనుగుణంగా ఆయా ప్రదేశాల వద్ద విధులు నిర్వహించే సూపర్వైజర్లు పారిశుధ్య కార్మికులతో పనులు చేయించి పరిశుభ్రత కనబడే విధంగా బాధ్యత తీసుకోవాలని సూచించారు. సత్రాలు ప్లాట్ ఫామ్‌లు వ్రత మండపాలు, మెట్ల మార్గంలోనూ శానిటేషన్‌పై ఫిర్యాదులు వస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

విద్యుత్ తీగలపై పడిన చెట్టు

ఈదురు గాలులకు నేలకొరిగిన చెట్లు

ప్రజాశక్తి -కరప, పెద్దాపురం, జగ్గంపేట

తుపాను కారణంగా మండలంలోని వివిధ గ్రామాల్లో 30 చెట్లు నేలకొరిగినట్టు తహశీల్దారు టి.దుర్గాప్రసాద్ తెలిపారు. కూరాడ, కరప, గొడ్డటిపాలెం, వాకాడు తదితర గ్రామాల్లో రోడ్డుకు అడ్డంగా చెట్లు పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాటిని తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకుని, విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా విద్యుత్ శాఖ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు శ్రమిస్తున్నారు.

పెద్దాపురం పట్టణం, మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం తుఫాను ఈదురుగాలులకు అనేక ప్రాంతాలలో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకు ఒరిగాయి. దీంతో అనేక ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా అంతటా నిలిచిపోయింది. రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు, విద్యుత్ అధికారులు, సిబ్బంది, వెంటనే రంగంలోకి దిగి చెట్లు తొలగింపు, విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ, విద్యుత్తు తీగల రిపేరు పనులు, ముమ్మరించేశారు. ఎస్ఐ వి.మౌనిక ఆధ్వర్యంలో పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే చర్యలు చేపట్టారు.

జగ్గంపేట మండలంలోని రాజపూడి వద్ద విద్యుత్ వైర్లపై టేకు చెట్టు విరిగి పడింది. తుఫాను ప్రభావంతో వీచిన ఈదురుగాలులకు చెట్టు విరగడంతో వైర్లు క్రిందికి వేలాడి ప్రమాదకరంగా మారాయి. వైర్లు నేలను తాకేలా వేలాడతున్న విద్యుత్ శాఖ అధికారులు ఎవరు వెంటనే స్పందించలేదని గ్రామస్తులు పేర్కొన్నారు.

ఎడతెరపి లేని వర్షం

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలవ్యాప్తంగా ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. సుద్దగడ్డ, గొర్రెకండి కాలువలకు ఉధతి పెరిగింది. పట్టణంలో ఉదయం నుంచి విద్యుత్ సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రజలకు అందుబాటులో పునరావాస కేంద్రం వద్ద మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మానసాదేవి అంగన్వాడీలు, గర్భిణుల గృహాలను సందర్శించి ఆరోగ్య సూచనలు చేశారు. సుద్దగడ్డ వాగు ఉధతి ఎక్కువైతే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా తహశీల్దారు రామ్ కుమార్ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఎంపిడిఒ సెలెట్ రాజు, ఎఇ కృష్ణ, వైద్యులు డాక్టర్ కీర్తన ఉన్నారు.

బాధితులకు సౌకర్యాల కల్పన

ప్రజాశక్తి-కాకినాడ

తుపాన పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలూ కల్పిస్తున్నామని సిటీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు తెలిపారు. వర్షాలకు ముంపునకు గురైన ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం పూర్తి సిద్ధంగా ఉందని, పరిస్థితిని అధికారులతో కలిసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు. ఆయన వెంట మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, ఆమన్ జైన్, అరదాడి శివ, అంగాడి దుర్గారావు, ఎరిపిల్లి రాము, తెప్పల రామలింగేశ్వరరావు, గొరుసు దుర్గారావు, గెడ్డం పూర్ణచంద్రశేఖర్ పాల్గొన్నారు.

పొంగుతున్న తాండవ నది

పొంగుతున్న తాండవ

ప్రజాశక్తి-కోటనందూరు

తుపాను ప్రభావంతో తాండవ రిజర్వేరులో నుంచి నీరు విడుదల చేయడంతో తాండవ రిజర్వాయర్ ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో తాండవ పరీవాహక ప్రాంతాల్లో సాగు చేస్తున్న రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కోటనందూరు సమీపంలో ఉన్న తాండవ రిజర్వాయర్ బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తుని పట్టణంలో ప్రధాన రహదారిలో భారీ వృక్షాలు నేలకొరిగాయి.

పాస్‌పోర్టు పోయినది

సయ్యద్ మదీన బాషా, S/o. మీర, డోర్ నెం. 50-8-26, నెహ్రూ నగర్, రాజమండ్రి, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు ది. 15-12-2015వ తేదీన N5374204 నెంబరు గల పాస్‌పోర్టు మంజూరు చేసియున్నారు. సదరు పాస్‌పోర్టు ది. 20-10-2025వ తేదీన నేను ఇల్లు మారుతుండగా రాజమండ్రి నెహ్రూనగర్ సెంటర్ నందు పడిపోయినది. కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది ఫోన్ నెంబరుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

సయ్యద్ మదీన బాషా
సెల్: 9908633775

MUNICIPAL CORPORATION, RAJAMAHENDRAVARAM
ENGINEERING SECTION

REQUEST FOR PROPOSAL **Dated: 24-10-2025**

Request for Proposal are invited for the following works from the eligible contractors only.

Sl.No.	RFP / NIT No.	Name of the work
1	33/MCR/RFP/ 2025-26	Design Development and Beautification of Various Parks & Open Spaces in Rajamahendravaram City (Package-2) 5th Call
2	262/MCR/RFP/ 2025-26	Design Development and Beautification of Various Parks & Open Spaces in Rajamahendravaram City (Package-4)

RFP can be downloaded from e-procurement web site www.apeprocurement.gov.in in Service Sector from **Dt.24-10-2025 at 10.00 P.M** on wards. Last date of time of receipt of RFP on or before **Dt.10-11-2025 upto 2.30 P.M**

Sd/- **RAHUL MEENA,** IAS,
Commissioner
Municipal Corporation, Rajamahendravaram

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో అమలాపురం
I.A 996/2024, in
FDP 1306/2018, O.S.12/2012

Between:-
కముజు నాగవెంకట సత్యప్రసాద్ ...పిటీషనరు/వాది
మరియు
1. లంకే వీర్రాజు (డైడ్)
R2. లంకే నాగబాబు S/o. Late లంకే వీర్రాజు, వయసు 28సం॥లు, హిందూ, డోర్‌నెం.3-189, కాట్రేనికోన విలేజ్, కాట్రేనికోన మండలం, డా॥బి.ఆర్.ఎ.కోనసీమజిల్లా.ఎ.పి
R3. నామాడి విజయలక్ష్మి W/o. వెంకటేష్, D/o Late లంకే వీర్రాజు, వయసు 26సం॥లు, హిందూ, వేట్లపాలెం విలేజ్, కాట్రేనికోన మండలం, డా॥బి.ఆర్.ఎ. కోనసీమజిల్లా.ఎ.పి ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

పై నెంబరు గ్రంధములో రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా నోటీసులు పంపగా మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హజరు నిమిత్తము **ది.7-11-2025** తేదికి వాయిదా వేసినారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30ని॥లకు** స్వయముగా గాని, న్యాయవాది ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
కాండ్రేగుల వర ప్రసాద్
అమలాపురం న్యాయవాది.
ది.28-10-2025 సెల్.9393003681

ప్రత్తిపాడులో 64 పునరావాస కేంద్రాలు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ప్రత్తిపాడు నియోజకవర్గంలో 64 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు ఎంఎల్‌ఎ వరుపుల సత్య ప్రభ తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఆమె వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎటువంటి విపత్కర పరిస్థితులు సంభవించినా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు మంచినీరు, నిత్యవసర వస్తువులు, ఆహార పదార్థాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిడిఒ సిహెచ్.రవికుమార్ వర్మ, తహశీల్దార్ కుశరాజు, విద్యుత్ శాఖ ఎఇ సూర్యనారాయణ ఉన్నారు.

శిథిల భవనం కూల్చివేత

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట గడియార స్తంభం సెంటర్ ఎదురుగా సివిల్ స్థితిలో ఉన్న పురాతన భవనాన్ని తుపాను నేపథ్యంలో మంగళవారం జెసిబి సాయంతో కూల్చివేశారు. భారీ ఈదురుగాలులకు భవనం కూలి ప్రమాదం సంభవించనున్న నేపథ్యంలో ముందు జాగ్రత్తగా పెద్దాపురం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జెసిబి సహాయంతో తొలగించే పని చేపట్టారు. ఎంఎల్‌ఎ వెంట మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య, టిడిపి నాయకులు బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, నిమ్మకాయల రంగనాగ్ తదితరులు ఉన్నారు.

మహారాజశ్రీ పెద్దాపురం 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు
ARB EP No.293/2024 in AC 33/2023
Between:
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సామర్లకోట బ్రాంచ్, Rep.by అటార్నీ హోల్డర్
Mr. లోకవరపు మల్లికార్జునరావు ....DHR
And
గోపు వీరభద్రరావు & అదర్స్ ....JDR's
1st JDR: గోపు వీరభద్రరావు,
S/o. పాపారావు, డోర్ నెం.1-49/బి,
రామాలయం దగ్గర, రూపులమ్మ గుడి వీధి,
ఏలేశ్వరం, కాకినాడ జిల్లా
వాయిదా: ది.20-11-2025

ఈ నెంబరు E.P. బాకీ వసూలు నిమిత్తం 1st JDR అయిన మీకు కోర్టు ద్వారా మరియు పోస్టు ద్వారా **Or 21. R54** నోటీసు పంపించి చున్ననూ ఉద్దేశ్యపూర్వకంగా **Avoid** చేయుచున్నందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ నెంబరు **E.P.** లో **JDR** అయిన మీరు ది.**20-11-2025**న పైకోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయగలరు. అట్లు కాని పక్షమున మీ పరోక్షమున తీర్మానించబడును.

తటవర్తి సత్యనారాయణ,
పెద్దాపురం **అడ్వకేట్,** పెద్దాపురం
ది.28-10-2025 సెల్: 98856 57091

మహారాజశ్రీ పెద్దాపురం 7th అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు
Arbitration O.P. No.08/2025
Between:
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అటార్నీ హోల్డర్ Mr. లోకవరపు మల్లికార్జునరావు ... పిటీషనర్
And
1.ఇంటి రాజ్యలక్ష్మి
2.ఎరికిరెడ్డి వెంకటేశ్వరరావు
3.ఇంటి రామకృష్ణ ... రెస్పాండెంట్స్
R1: ఇంటి రాజ్యలక్ష్మి, W/o.రామకృష్ణ,
డోర్ నెం.4-24, రామాలయం వీధి,
వేలంక గ్రామం, కిర్లంపూడి మండలం,
కాకినాడ జిల్లా

పై నెంబరు పిటిషన్ ది.14-11-2025వ తేదీన పై కోర్టు నందు వాయిదా అయి ఉన్నది. పై పిటిషన్ నందు మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యడల పై కోర్టున ది.**14-11-2025**వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి మీరు స్వయంగా గాని, మీ న్యాయవాదితో గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరు అయ్యి మీ వాదనను తెలుపు కొనవలెను. లేని యడల మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్పునిచ్చెదరు.

//శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం//
M.K. మొహియుద్దీన్
పెద్దాపురం **అడ్వకేట్,** పెద్దాపురం
ది.29-10-2025 సెల్: 95421 48566

In the Court of the Junior Civil Judge, Anaparthi
O.S. No. 34/2024

Between:
Canara Bank (Previously Syndicate Bak) Rep. by its Senior Branch Manager, Anaparthi Branch, Anaparthi ***...Plaintiff***
AND
M/s. Ramakrishna Industries, Biccavolu, Rep. by its Proprietor, Satti V.V.Siva Ramakrishna Reddy ***...Defendant***

To: ***Defendant:***
M/s. Ramakrishna Industries, Rep. by its Proprietor, Satti V.V.Siva Ramakrishna Reddy, S/o. Raghu Rama Reddy, Business, D.No. 1-223, Main Road, Mahendrawada Road, Polamuru - 533342, Boccavolu Mandal, E.G.District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. **07-11-2025 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వేగుళ్ళ వెంకటరమణమూర్తి
అడ్వకేట్, గాంధీనగర్
కాకినాడ, సెల్: 9866033899